అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 14 ఆగస్టు 2022 పేజీలు : 04

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్దాం

- కుటుంబీకులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నాం - సన్మాన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు
- స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నా పెన్షన్ అందడం లేదు - స్వాతంత్ర్య సమరయోధులు మేళవాయి గోవిందరెడ్డి ఆవేదన

సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న స్వాతంత్ర్య సమరయోధుడు మేళవాయి గోవిందరెడ్డి, స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు

అనంతపురం సిటీ, ఆగస్టు 13 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోదుల స్ఫూర్తిని నేటి తరాలకు తెలియజేసేలా ముందుకు తీసుకెళ్దామని పలువురు ప్రజాప్రతినిధులు పిలుపు నిచ్చారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర్య సమరయోధుడు మేళవాయి గోవిందరెడ్డి, పలువురు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. మాజీ సైనికుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వికె.రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కెప్టెన్‌షేకన్న, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిథులుగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురంపార్లమెంట్ సభ్యులు తలారిరంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సిపిఐ కార్యదర్శి జగదీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు మేళవాయి గోవిందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో తన అనుభవాలను వివరించారు. తాను పాఠశాల చదువుతున్న సమయంలోనే తమ పాఠశాలకు బ్రిటీష్ వారు రాగా బోలోభారత్‌మాత, వందేమాతరం వంటి నినాదాలు చేశామన్నారు. అదే విధంగా 1942లో మహాత్మాగాంధీ అరెస్టు సమయంలో మహాత్మాగాంధీ ఫోటోతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి గాంధీకి అనుకూలంగా నినాదాలు చేయగా తనను జైల్లో పెట్టి మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారన్నారు. అయితే తన వయస్సు చిన్నదికావడంతో హెచ్చరించి వదిలేశారని పేర్కొన్నారు. ఎందరో మహానీయులతోపాటు తాను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గత చరిత్ర మహానీయులను గుర్తించాలని సూచించారు. ఎందరో కష్టపడి సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశం సస్యశ్యామలంగా ఉండేలా చూడాలని కోరారు. తనకు ప్రస్తుతం 96 సంవత్సరాలని మరో నాలుగు ఏళ్లు జీవిస్తే ఇలాంటి సత్కారాన్ని మాజీ సైనికుల ఆధ్వర్యంలో చేయాలని ఆయన కోరారు. స్వాతంత్ర్య సమరయోధులు కష్టపడి స్వాతంత్ర్యాన్ని సాధిస్తే నేటి సైనికులు దేశాన్ని రక్షిస్తున్నారని కొనియాడారు. అయితే తాను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నా తనకు పెన్షన్ అందడం లేదని ఎంపి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలు చొరవ చూపి తనకు పెన్షన్ అందేలా చూడాలని ఆయన కోరారు. తప్పకుండా పెన్షన్ అందేలాచూస్తామని ఎంపి, ఎమ్మెల్యేలు ఆయన భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పరదేశీపాలన వద్దని మహాత్మాగాంధీ స్ఫూర్తితో ఎందరో మహానీయులు స్వాతంత్ర్య పోరాటం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. ఈ పోరాటంలో ఎందరో ఆస్తులు, ప్రాణాలను త్యాగం చేశారని, వారి సేవలను స్మరించుకోవడంతోపాటు వారి చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాలని సూచించారు. స్వాతంత్ర్య అనంతరం 75 సంవత్సరాలుగా దేశం అభివృద్ధి చెందుతోందని, ఇదే సందర్భంలో నీతి, నిజాయితీ లోపిస్తోందని, నిజాయితీని పెంపొందించేలా సిద్ధాంత పరంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పలుపునిచ్చారు. మంచి కోసం నీతి నిజాయితీతో పనిచేసే వారికి మద్దతుగా ఉన్నామని సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో పోరాడలేని, వారి పోరాటంలో వారి కుటుంబీకులు అందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. దేశాన్ని కాపాడుకునేందుకు సైనికులు చేస్తున్న సేవలకు ఏమిచ్చినా వారి రుణం తీర్చలేనిదని, వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో ఎందరో మహానీయులు సుదీర్ఘకాలం చేసిన పోరాటాల వల్లే నేడు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య అనంతరం రూపొందించారని, ఆ రాజ్యాంగం వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామన్నారు.

జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనులు సాధించిన స్వాతంత్ర్యాన్ని నేటి తరం గుర్తించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచి స్వాతంత్ర్య సాధనకు మహానీయులు చేసిన కృషిని వివరిస్తే భవిష్యత్తు తరాలకు వారి సేవలను తెలియజేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు మేళవాయి గోవిందరెడ్డితోపాటు పలువురు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యుల సత్కార కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ సైనికుల సంఘం నేతలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

వేగంగా రైల్వే ఓవర్‌బ్రిడ్జి తొలగింపు పనులు

- పెద్ద పెద్ద మిషన్లతో రాత్రికి రాత్రే తొలగింపు - ఎమ్మెల్యే ఆదేశంతో చురుగ్గా పనులు

రైల్వే ట్రాక్‌పై పాతబ్రిడ్జిని తొలగిస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో నాలుగు రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా క్లాక్ టవర్ సమీపంలోని రైల్వే ఓవర్‌బ్రిడ్జి తొలగించే పనులు చురుగ్గా సాగుతున్నాయి. పెద్ద పెద్ద మిషన్లతో రైల్వే పాత ఓవర్‌బ్రిడ్జిని తొలగించేందుకు నిర్మాణ సంస్థ ఎస్‌ఆర్‌కన్‌స్ట్రక్షన్స్ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. రేయింబవళ్లూ నిర్మాణం బ్రిడ్జి తొలగింపు పనులు కొనసాగిస్తున్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు నాలుగు రోడ్ల విస్తరణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు నిర్మాణ సంస్థ ప్రత్యేకచర్యలు తీసుకుంటోంది. నాలుగు రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా ఇప్పటికే రోడ్డు పనులు పురోగతిలో ఉన్నాయి. అనంతపురం నగరాన్ని సుందరీకరించేందుకు ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు నాలుగు రోడ్లతో జాతీయరహదారిని విస్తరిస్తున్న విషయం తెలిసిందే. బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు అధిక శాతం రోడ్డు విస్తరణ పనులు డ్రైనేజీ పనులు బ్రిడ్జిల పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ప్రతినిధులు చురుగ్గా పనులుచేపట్టడం వల్ల నిర్మాణం పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఇందులో భాగంగా క్లాక్ టవర్ వద్ద ఉన్న పాతబ్రిడ్జిని తొలగించి కొత్త బ్రిడ్జిని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. క్లాక్‌టవర్ సమీపంలో రైల్వే ట్రాక్‌పై పాతబ్రిడ్జిని కొంతభాగం తొలగించకుండా అలాగే ఉంచి, రైల్వే ట్రాక్‌కు అటూ ఇటూ కొత్త బ్రిడ్జి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తరచూ నేషనల్ హైవే అధికారులతోనూ, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షిస్తుండటం వల్ల బ్రిడ్జి పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శనివారం రైల్వేట్రాక్‌పై పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జిని పడగొట్టేందుకు రైల్వే శాఖ అనుమతిని తీసుకున్నారు. పెద్ద పెద్ద మిషన్లతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తక్కువ సమయంలోనే రైల్వేట్రాక్‌పై ఉన్న పాతబ్రిడ్జిని నేలమట్టం చేసేందుకు శనివారం పెద్ద ఎత్తున కసరత్తు జరిగింది. ఈ బ్రిడ్జి కూల్చి వేత పనులకు పెద్ద పెద్ద మిషన్లు వాడుతుండటంతో ఆ ప్రాంత వాసులు పనులను ఆసక్తిగా తిలకించారు.

స్వాతంత్ర్య పోరాటంలో మహిళల వీరోచిత పోరాటాలు కూడా చారిత్రాత్మకం

-మంత్రి ఉష శ్రీచరణ్ -జాతీయ పతాకాలతో భారీ ర్యాలీ-ప్రత్యేక వేదికపై విద్యార్థుల విన్యాసాలు

అజాదికా అమృత మహోత్సవ్‌లో జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు కీలక పాత్ర వహించి పోరాటాలు సాగించారని, ఝాన్సీ లక్ష్మిబాయ్ పోరాట పటిమ దేశానికే అదర్శమని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమశాఖమంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులతో కలసి పట్టణ పురవీధుల్లో జాతీయ పతాకాలతో భారీర్యాలీ నిర్వహించారు. అనంతం టీ సర్కిల్ లే ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై విద్యార్థులు ప్రదర్శించిన జాతీయోధ్యమ విన్యాసాలను, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. అనంతరం జాతీయ పతాకాన్ని చేతబట్టి ప్రసంగిస్తూ స్వేచ్ఛ లేకుండా భారతీయులందరూ బ్రిటిష్ పాలకుల వేధింపులకు గురిఅయ్యాయని మహాత్మాగాంధీ, నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్,మరెందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల వల్ల దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. అజాదికా అమృత్ మహోత్స వ్ ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్యోధ్యమ సూర్తిని పొందాలని సూచించారు. అనంతరం గాంధీ సర్కిల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, జాతీయ జండా చేతబట్టి భారతమాతాకి జై అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, అధ్యాపక బృ:దాలతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర, విద్యార్థి విభాగం నాయకుడు షేక్షావలి, కో-అప్షన్ సభ్యుడు అప్జల్, సోమనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పరా చెరువు అప్పన్న సేవలు చిరస్మరణీయం

- స్వాతంత్ర్య సమరములో అలుపెరుగని పోరు
- దళితులు కోసం తావలు అపారం
- అప్పన్న దేశ భక్తి వెలకట్టలేనిది

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లా, ధర్మవరం మండలం అప్పర చెరువు గ్రామంలో 1910వ సంవత్సరంలో జన్మించిన అప్పర చెరువు చెన్నప్ప (తుంపెర చెన్నప్ప) జిల్లా నుంచి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులలో ముఖ్యులు. దళిత కులంలో పుట్టి, స్వాతంత్ర్య సంగ్రామంలో, సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని అలీపురు జైలులో కారాగార శిక్షను అనుభవించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ధీశాలి చెన్నప్ప, ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆ గొప్ప వ్యక్తిగురించి పాటకులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

స్వాతంత్ర్య సమరయోధులు, తామ్రపత్ర గ్రహీత అప్పర చెరువు చెన్నప్ప (ఫైల్‌ఫోటో)

1940వ సంవత్సరంలో గాంధీ సత్యాగ్రహంలో భాగంగా అప్పర చెరువు గ్రామంలో రావిమాను రచ్చబండ మీద నుంచి గాంధీజీ పిలుపు మేరకు భరతమాత విముక్తికై ఉత్తేజకరమైన ఉపన్యాసం ఇస్తూ అరెస్టు అయ్యారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నందుకు గాను ఆ నాడు బ్రిటీష్ ప్రభుత్వం 12 సంవత్సరాలు కారాగార శిక్ష విధించి బళ్లారి జిల్లా అలిపుర జైలుకి 25/01/1941న అలిపుర జైలుకు తరలిస్తుండగా ఆ సమయంలో గ్రామస్తులంతా ఒక్కటై చెన్నప్పకి జేజేలు

మిగతా 4 లో

1972 25వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటి ప్రదాని ఇందిరాగాంధీ అప్పర చెరువు చెన్నప్పకి బహుకరించిన తామ్రపత్రం

పట్టణ పేదల్లో సంతోషం నింపాలని....

- సామాజిక సేవ..ఫయాజ్ తోవ..! - పేదలకు అండగా ఫయాజ్ సేవా ట్రస్ట్

పేద ముస్లిం యువతి పెళ్లికి ఆర్థిక సాయమందిస్తున్న ఫయాజ్‌బాషా

చిరువ్యాపారికి వడ్డీలేని రుణాన్ని అందిస్తున్న ఫయాజ్

నిరుపేద ముస్లిం కుటుంబాలకు బియ్యం పంపిణీ.

తాడిపత్రి, ప్రభాతవార్త:

సహాయమనేది ఓ విలువైన బహుమతి. ఇది అందరి నుంచి ఆశించలేం. ఎందుకంటే సాయం చేసే గుణమున్న ధనవంతులు చాలా కొద్దిమంతి మాత్రమే ఉంటారు. ఇలాంటి వారి గురించే అందరూ చర్చించుకుంటుంటారు. అలాంటి కొద్ది మందిలో తాడిపత్రికి చెందిన ఫయాజ్‌బాషాది ప్రముఖ స్థానమని చెప్పవచ్చు.

సేవలకు లేవు హద్దులు..!

తాడిపత్రి పట్టణంలో నిరుపేద బీడీ కార్మికుల పట్ల, చిరు వ్యాపారుల పట్ల, పేద ముస్లింల పట్ల మానవత్వాన్ని చాటుతూ ఫయాజ్ ట్రస్ట్ నిర్వహకులు ఫయాజ్‌బాషా అందరి మన్ననలు పొందుతున్నారు. బీడీ కార్మికులకు, చిరు వ్యాపారులకు ఆయన వడ్డీలేని రుణాలు ఇస్తూ వారికి ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారు. నిరుపేద ముస్లింలు ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలకు అవసరమైన సామగ్రిని ఉచితంగా అందజేస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఆయన నిర్వహిస్తున్న బీడీ కంపెనీకి చెందిన 14 శాఖల్లో 1,390 మంది కార్మికులకు బియ్యం పంపిణీ చేయడం,

పట్టణంలోని 38కి పైగా మసీదుల్లోని మౌజన్, ఇమామ్‌లకు ప్రతి

రంజాన్‌కు నగదు కానుకలు ఇవ్వడం ఆయనకు అనవాయితీగా వస్తోంది. నిరుపేద బీడీ కార్మికుల ఇంట వివాహమవుతోందని వారి తల్లిదండ్రులు శుభలేఖలిస్తే చాలు తోచిన రీతిలో రూ. 5 వేలు కానుకలివ్వడం ఆయనకు రివాజు. ?ఇలా చెప్పుకుంటూ పోతే ఫయాజ్‌బాషా చేస్తున్న సామాజిక సేవలకు కొలమానం లేదంటే అతిశయోక్తి కాదు.

మౌజన్, ఇమామ్‌లకు నగదు కానుకలిస్తున్న ఫయాజ్

:ఉచితంగా ఇంటి స్థలాలు..!

పట్టణంలోని ఓ ఆశ్రమం సమీపంలో దాదాపు 200 మంది సొంతిళ్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఫయాజ్‌బాషా తెలిపారు. ఒక్కో కుటుంబానికి 1.5 సెంట్ల వంతున స్థలాలు పంపిణీ చేసి పేదల కళ్లలో ఆనందం చూడబోతున్నామని ఆయన తెలిపారు. చక్కెర వ్యాధి, రక్తపోటు వంటి నాలుగు రక్తపరీక్షలు ఉచితంగానూ, ఇతర ఖరీదైన పరీక్షలు నామమాత్రపు రుసుముతో నిర్వహించేలా ఓ ల్యాబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు.తాగునీటి సమస్య ఉన్న కాలనీలకు తక్షణమే సాయమందించేలా ఓ ట్యాంకును కూడా ఏర్పాటు చేశామని ఆయన చెబుతున్నారు.

::మాకు ఆయనే ఓ ఆసరా..!- మహబూబ్‌జాన్, తాడిపత్రి.

చిరు వ్యాపారాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న మాలాంటి పేదలకు ఆర్థిక సాయం అందిస్తూ మాకు ఆయన ఎంతో ఆసరానిస్తు న్నారు. ఎలాంటి వడ్డీ లేకుండా అప్పులిస్తూ మమ్మల్ని ఆదుకుంటున్నాడు. సక్రమంగా చెల్లింపులు చేసిన వారికి రెండోసారి రుణమొత్తాన్ని పెంచుతూ వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.

::మాలాంటి వారికి ఆయనో భరోసా: రజియా,తాడిపత్రి.

అధిక వడ్డీల బారిన పడకుండా వడ్డీలేని రుణాలిస్తూ మాకు అండగా నిలుస్తున్నారు. బీడీ కార్మికులకు, చిరువ్యాపారులకు భరోసాగా నిలుస్తున్న ఫయాజ్‌బాషా సేవలు ఎందరికో ఆదర్శం.

::నాలుగు వేల కుటుంబాల్లో నవ్వులు చూడాలని..!- ఫయాజ్‌బాషా, ఫయాజ్, ట్రస్ట్ నిర్వహకులు, తాడిపత్రి.

నిరుపేద ముస్లిం కుటుంబాలకే కాకుండా పట్టణంలో దారిద్ర్యరేఖ దిగువనున్న నాలుగు వేల కుటుంబాల్లో సంతోషం నింపాలని, వారి కుటుంబాల్లో నవ్వులు చూడాలనేది నా లక్ష్యం. ఎవరేమి అనుకున్నా, ఇతరులెన్ని విమర్శలు చేసినా నా సేవా కార్యక్రమాలను మాత్రం ఆపేదిలేదు. పేదల ఆశీస్సులుంటే ఎన్ని అడ్డంకులనైనా దాటగలననే నమ్మకం నాకుంది.

02ATP27.qxd:02ATP27.qxd 14/08/22 10:34 PM Page 1

ఘనంగా ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు

స్వామిని దర్శించుకున్న కంప్లి ఎమ్మెల్యే సురేష్‌బాబు

బొమ్మనహాళ్, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఆంజినేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం 3వ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అనిల్ స్వామి తెలిపారు. స్వామివారికి వెండి కవచం, సువర్ణ కిరీటం, తమల పాకు పూజలు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ ఈఓ శ్రీనివాసులు తెలిపారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక దర్శన సైకర్యం టోలోగేట్లు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు. రెండవ శనివారం సెలవు దినం కావడంతో భక్తులు భారీగా స్వామి దర్శనార్థమై వచ్చారని, స్వామిని దర్శించుకున్న భక్తులకు జల్లె హనుమంతప్ప వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అన్నదాన కమిటీచైర్మన్ ఆంజినేయులు తెలిపారు. స్వామిని దర్శించుకున్న ప్రముకుల్లో కర్ణాటక కంప్లిఎమ్మెల్యే సురేష్‌బాబు, శెట్టూరుఎస్ఐ యువరాజ్, బొమ్మనహాళ్ తహశీల్దారు శ్రీనివాసులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బంధోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు.

బిసిలను అణగదొక్కడానికే ఎంపి గోరంట్ల మాధవ్‌పై కుట్ర

విలేకర్లతో మాట్లాడుతున్న కురుబ సంఘం నాయకులు

బొమ్మనహాళ్, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కె.బసవరాజు స్వగృహంలో కురుబ సంఘం అధ్యక్షులు పరమేశ్వర విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. బిసి సామాజిక వర్గానికిచెందిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై నకిలీ వీడియోలను టీడీపీనాయకులు సృష్టించి బురద చల్లారని, వారి ఎదుగుదల ఓర్వలేకనే ఇటువంటి కుట్రలు చేస్తున్నారన్నారు. ఇది నిజమైతే ఫోరెన్సిక్ ల్యాబ్‌లో తేలకపోవడంతో స్వయానా జిల్లాఎస్పీ పక్కిరప్ప నకిలీ వీడియోలని ప్రకటన చేయడం జరిగింది. కొంత మంది టీడీపీ నాయకులు బిసి నాయకులను టార్గెట్ చేస్తున్నారని, ఇకనైనా ఇలాంటివి వారు మానుకుంటే మంచిదని, రాబోవు రోజుల్లో టీడీపీకి ప్రజలే బుద్ధి చెబుతారని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉపాధ్యక్షులు ముత్తన్న, గౌరవాధ్యక్షులు దిలీప్‌కుమార్, గొల్ల సంఘం అధ్యక్షులు శాంతయ్య, ప్రచార కార్యదర్శి హనుమంతు, భీమప్ప, శివరాజు, లేపాక్షి, మల్లన్న, శాంతయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం విజయవంతం చేయాలి

శెట్టూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండలంలోని అయ్యగార్లపల్లి గ్రామ పంచాయితీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి కె.మంజునాథ్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.ఉషాశ్రీ చరణ్ పాల్గొంటున్నారన్నారు. కావున మండలంలోని ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

శ్రీ వీరాంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

-శ్రావణమాసం 3వ శనివారం కావడంతో విశేష అభిషేకాలు

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త : పట్టణంలోని ఇందిరానగర్‌లోగల శ్రీ వీరాంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం శ్రావణ బహుళ విదియ 3వ శనివారం విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, విశేషాలంకరణ, ఆకుపూలజు కొనసాగాయి. ఆలయ ఆవరణంలోని నాగుల విగ్రహాలకు భక్తులు పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో ఆలయం కిటకిటలాడగ ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు అందించింది.

వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహుని ప్రాకారోత్సవం

-శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

శ్రీవారి ప్రాకారోత్సవంలో పాల్గొన్న ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్, చైర్మన్ యం.అశోక్‌కుమార్

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం శ్రావణ బహుళ విదియ శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిన ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మోక్కుబడులు తీర్చుకోగా భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. క్షేత్రం గుండా వెళ్లే నీటి జలపాతాలను తిలకించడానికిగాను జిల్లా నలుమూలతోపాటు కర్నాటక ప్రాంతం నుండి వస్తున్న పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, ధర్మకర్తల మండలి చైర్మెన్ యం.అశోక్‌కుమార్, అర్చకులు గుండుస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 592 కేసులు పరిష్కారం

గుత్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త

పట్టణంలోని అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో ఎడిజె కపర్ది ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌లో 592 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా సివిల్ కేసులు 6, మోటర్‌వెహికల్ కేసులు 8, ఇతర 577 కేసులు పరిష్కారమయ్యాయి. అదేవిధంగా 39.70 లక్షల రూపాయలు పరిహారంగా చెల్లించేవిధంగా రాజీ పరిష్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తికి నిదర్శనం..హర్‌ఘర్ తిరంగా

-గోరంట్లలో వేడుకలకు హాజరైన సెంట్రల్ సెన్సార్‌బోర్డు మెంబర్ జిఎం శేఖర్

జాతీయ పతాకావిష్కరణలో సెంట్రల్ సెన్సార్‌బోర్డు మెంబర్

జెండావందన కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నేత

గోరంట్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త : దేశంలోని ప్రతి పౌరుని దేశభక్తికి నిదర్శనంగా దేశ ప్రధాని నరేంద్రమోడి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క భారతీయుడు హర్‌గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగురవేద్దామంటూ పిలుపునిచ్చారు సెంట్రల్ సెన్సార్‌బోర్డు మెంబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జిఎం శేఖర్. హర్‌గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని జిఎం శేఖర్ నివాసం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, మేదర శ్రీనివాసులు, ఖజేంద్ర, నజురుల్లా, పరిగి మండల అధ్యక్షులు బద్రీనాథ్, బంగారు చంద్ర, లక్ష్మీగౌడ్, కొర్రు ఆంజనేయులు, లక్ష్మీనర్సు, కాటేపల్లి నరేష్, రామాంజనమ్మ, ముంతాజమ్మ, తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ జెండాల ఆవిష్కరణ అనంతరం జిఎం శేఖర్ జెండా ఎగురవేసి గౌరవవందం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతస్వాతంత్ర్య సంగ్రామంలో దేశంలో అనేక మంది ప్రాణాలు అర్పించారని వారి త్యాగాలను గుర్తు చేసుకునే విధంగా జెండా వందనం చేయాలని పిలుపునిచ్చారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య సిద్ధిలో అన్ని రంగాల్లో భారతదేశం అభివృద్ధి చెందుతూ ప్రపంచంలో అన్ని దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, రామాంజినేయులు, బండా శ్రీనివాసులు, నరసింహులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వానవోలులో హర్‌ఘర్‌కా తిరంగా కార్యక్రమాలు

వానవోలులో ఆజాదీకా అమృత్ మహోత్సవాలు

గోరంట్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండలంలోని వానవోలు పంచాయతీలో శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బొమ్మకుంట చెరువులో అధికారులు, ప్రజాప్రతినిధులతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన సరోవర్‌లో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా జెండావందనం కార్యక్రమాలుచేపట్టారు. ఈసందర్భంగా ఎంపిపి ప్రమీల మూర్తి, జెడ్‌పిటిసి పాలె జయరాంనాయక్, మండల కో ఆప్షన్ మెంబర్ జబ్బార్, స్థానికసర్పంచు శ్రీరాములు, ఉపసర్పంచు బుల్లెట్‌బాబు, ఎంపిటిసి హరినాథ్, సింగిల్‌విండో అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఎంపిడిఒ రఘునాథ గుప్తా, ఎపిఒ వరప్రసాద్, తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వానవోలు ప్రభుత్వ హైస్కూల్‌ను ఎంపిడిఒ సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులకు ఆజాదీకా అమృత్ మహోత్సవంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ప్రాచీన కట్టడాల పట్ల అవగాహన ప్రదర్శన

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శనివారం పురావస్తుశాఖ ఆధ్వర్యంలో స్థానిక కోట ప్రాంతంలో పురాతన కట్టడాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దీనిని తహశీల్దార్ మహబూబ్ బాష, మహిళా కమీషన్ సభ్యురాలు డాక్టర్ రుకియాబేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు దేశ సాంస్కృతి, ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ ఛాయాచిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. స్వాతంత్ర్యంతో ముడిపడి వున్న పలు పురాతన కట్టడాల నమూనాలను ప్రదర్శనలో వుంచారు. ఈ కార్యక్రమంలో గుత్తికోట సంరక్షణ సమితి క న్వీనర్ విజయభాస్కర్‌చౌదరి, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సుధాకర్‌నాయుడు, దేవేంద్రరాయల్, హెచ్ఎం జిలాన్, రామదాసు, చైతన్య, అమృత్, శ్రీనివాసులు, పర్విన్, ఆంజనేయులు, నాగేంద్ర, శ్రీరాముడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు పోటీలు

-పట్టణంలో జాతీయ జండాలతో భారీ ర్యాలీ

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త : దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తూ వజ్రోత్సవ వేడుకలు జరుపుకొంటున్న తరుణంలో నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా వ్యాసరచన, వక్తృత్వ, దేశభక్తి గీతాలాపన, నృత్య ప్రదర్శన పోటీలు కళాశాలల ఉమ్మడి ప్రిన్సిపాల్ ఎన్.మమత ఆధ్వర్యంలో జరిగాయి. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అంతకు ముందు విద్యార్థినీ విద్యార్థులు జాతీయ జండాలు చేతబట్టి మేరా భారత్ మహాన్ అంటూ పట్టణంలో భారీ నిర్వహించి స్థానిక గాంధీచౌక్ వరకు వెళ్లి అక్కడ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా కొనసాగుతున్న శ్రీ రాఘవేంద్రస్వామి 351వ ఆరాధనోత్సవాలు

ఉరవకొండ, ఆగస్టు13 ప్రభాతవార్త : పట్టణంలోనిరామ్‌నగర్‌లోగల మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామిమఠంలో స్వామివారి351వ ఆరాధనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం శ్రావణబహుళవిదియ శనివారంమధ్యారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉదయం నిర్మాల్య విసర్జన, అష్టోత్తర పారాయణ సహిత క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పాదపూజలు, కనకాభిషేకం అనంతరం అలంకరణ, తులసి అర్చన, హస్తోదకం, మహామంగళహారతి కార్యక్రమం కొనసాగింది. సాయంత్రం పల్లకీ సేవ అనంతరం ఉరవకొండ మహిళా భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు కొనసాగాయి. 14న ఆదివారం ఉత్తరాధనతో ఉత్సవాలు మునిగియనున్నాయి. ఆరాధనోత్సవాల్లో స్వామివారు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నింబగల్లులో వైభవంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన

-శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

-భక్తులకు పెద్దఎత్తున కొనసాగిన అన్నదానం

ప్రత్యేక పూజలందుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్

నింబగల్లులో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ముందు ప్రతిష్టించిన ధ్వజస్తంభం

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలోగల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం శ్రావణబహుళవిదియ శనివారంఉదయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. నూతన ధ్వజస్తంభాన్ని వేద పండితుల మంత్రోశ్చరణలు, మేళతాళాలమధ్య జేసీబీసాయంతో ప్రతిష్టించిన అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు.ధ్వజస్తంభ ప్రతిష్టాపన సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, పూజలు కొనసాగాయి. గ్రామం నుండే కాకుండా చుట్టప్రక్కల గ్రామాల నుండి కూడా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాన్నం నుండి భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది.

పన్ను బకాయి వసూళ్లకై లీగల్ నోటీసులు జారీ

గుత్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త : గుత్తి మున్సిపల్ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా పన్నులు చెల్లించని వారిపై రికవరీ చేసేందుకు న్యాయపరమైన చర్యలను అధికారులు చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు సంబంధిత దాదాపు 1500 మంది 2.30 కోట్ల మేర మున్సిపాలిటీకి పన్ను రూపేనా బకాయి పడ్డారు. ఈ మేరకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే నిమిత్తం న్యాయసేవాధికార సంస్థ ద్వారా బకాయిదారులకు నోటీసులు జారీ చేశారు.

వాణి విద్యా నికేతన్ విద్యార్థుల ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న వాణి విద్యానికేతన్ విద్యార్థులు

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త : వాణి విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ రఘురాములు ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ జండా చేతబట్టి మేరా భారత్ మహాన్ అని నినదిస్తూ తొలుత మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి అనంతరం క్లాక్‌టవర్ కూడళిలోగల రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జండా

- భక్తిశ్రద్ధలతో కొనసాగిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

ఇళ్లపై జాతీయ జండాలను ఎగురవేసి వందనం సమర్పిస్తున్న ప్రజలు

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త : స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ జండా రెపరెపలాడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు హర్ ఘర్ పే తిరంగా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఇళ్లతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలపై ప్రజలు, అధికారులు జండా ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని దేశభక్తిని చాటిచెప్పారు. స్థానిక ఆర్టీసీ ప్రయాణీకుల ప్రాంగణంపై డిపో మేనేజర్ బాలాజీ దయాల్ జండా ఎగురవేశారు. రాకెట్ల సచివాలయంపై అధికారులు జండా ఎగురవేయగా సర్పంచ్ శివమ్మ, పెన్నహోబిళం దేవస్థానం ఛైర్మెన్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 1,131 కేసుల పరిష్కారం

- రూ.3.4 లక్షల సెటిల్‌మెంట్ మొత్తాలు, అపరాధ రుసం వసూళు

స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ యం.సీతారామరాజు ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలత్ దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక మున్సీఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో శనివారం స్పెషల్ జూడీషియల్ మేజిస్ట్రేట్ యం.సీతారామరాజు ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలత్‌లో 1,131 కేసులు పరిష్కారంకాగా కక్షిదారులను నుండి 3,40,200 రూపాయలు సెటిల్‌మెంట్ మొత్తాలు, అపరాధ రుసం వసూళు చేయడం జరిగిందని కోర్టు వర్గాలు తెలిపాయి. లోక్ అదాలత్‌లో పెట్టీ కేసులు 1,062 పరిష్కారంకాగా 1,06,200 రూపాయలు, ఆరు బ్యాంకు కేసులు పరిష్కారంకాగా 1,54,000 రూపాయలు, 69 క్రిమినల్ కేసులు పరిష్కారంకాగా 80,000 రూపాయలు వసూళు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ శ్యామల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాంమోహన్, న్యాయవాదులు తుకారాం, జయరాజ్, ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, సర్కిల్‌లోని వివిధ స్టేషన్ల ఎస్ఐలు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాల స్ఫూర్తి అజరామరం

-గురజాడ అధ్యయన కేంద్రంలో పలువురు ప్రసంగాలు

స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 13 ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసిన యోధుల స్ఫూర్తి అజరామరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక గురజాడ అప్పారావు కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణదుర్గం ప్రాంతంలోని స్వాతంత్ర్య పోరాట యోధుల గురించి స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చల్లా కిశోర్‌కుమార్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు విజయకృష్ణ, అశోక్, మల్లికార్జున, సిపిఐ గోపాల్, డిఎన్ మూర్తి, మాల ఎర్రిస్వామి తదితరులు స్వాతంత్ర్య సమర యోధులు జీవిత విశేషాలను వివరించారు. నాడు-నేడు స్వాతంత్ర్యోధమ ఫలితాలపై కూడా విశ్లేషించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు హిందీ నరసప్ప, కంబదూరు ఓబయ్య, భంగి ఎర్రిస్వామి, పి.ఎస్.శర్మ,ఐదుకల్లు సదాశివన్, తరిగోపుల ఎర్రప్ప, తదితరులు చిత్రపటాలకు పులమాలలు వేసి వారి త్యాగాలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లింగప్రసాద్, వైకాపా నాయకుడు సుధీర్, బాల బాలకృష్ణ, భగవాన్‌దాస్,తిమ్మప్ప,దివాకర్,రాధాకృష్ణ, బిఎస్ఎన్ఎల్ నారాయణ,ఓబుళరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనంతా తాకట్టులే-ఎపిపిసిసి అధ్యక్షులు డా॥శైలజానాథ్

-నరేంద్రమోడీ, జగన్ ప్రభుత్వాల పాలనపై మండిపాటు

-దేశానికి కాంగ్రెస్ పార్టీతోనే ప్రజారంజక పాలన

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎపిపిసిసి అధ్యక్షులు డా॥శైలజానాథ్

కళ్యాణదుర్గం, ఆగస్టు 13 ప్రభాతవార్త : అజాదికా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న వేళ 75 సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి చెందిన భారత దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి, ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేని పాలనను కేంద్రంలోని నరేంద్ర మోడి, రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ మండిపడ్డారు. శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం వచ్చిన డా॥శైలజానాథ్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దోచుకో, దాచుకో, పీక్కోవడం, లాక్కోవడం వంటి కార్యక్రమాలు చేస్తున్న వైసిపి నాయకుల ఆగడాలను కల్లుండి కబోదిలా చూస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. వరదలు వస్తే వారం దాటిన తరువాత వెళ్లే ముఖ్యమంత్రిని ఇపుడే చూస్తున్నామని, రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని ఎద్దేవా చేసారు. రాయలసీమలో కరువు వస్తే ఏమి మాట్లాడకుండా నిస్సిగ్గుగా నరేంద్రమోడీకి తాబేదారుగా మారిన జగన్మోహన్‌రెడ్డిని భవిష్యత్తులో కూడా రాష్ట్రానికి ఏమి చేయరని గుర్తుకు చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో నాయకులను పోగొట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 15శాతం ఉన్న అక్షరాస్యతను వంద శాతానికి పెంచిన ఘనత, శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశాన్ని ప్రపంచదేశాలకు ధీటుగా తీర్చిదిద్దిన ఘనత కూడా కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఏనాడూ పోరాటం చేయని భారతీయ జనతా పార్టీ నేడు అజాదికా అమృత్ మహోత్సవ్ అంటూ తామే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చినట్లు ఫోజులిస్తున్నారని ఎద్దేవా చేసారు.రానున్న రోజుల్లో దేశాన్ని దోచుకునేవారికి, ప్రభుత్వ అస్తులను అమ్మేవారికి రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. సెప్టెంబర్ మాసంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర సాగుతుందని, దేశవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రజల బాధలు కళ్ళారా చూసి, అదర్శపాలన అందించేందు దేశ ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాల నరేంద్రకుమార్, రాయపాటి అశోక్, జియావుద్దీన్, బోయ నాగరాజు, తిమ్మప్ప, ఉద్దేమ్‌సింగ్, ఇస్మయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన,

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : మైసూరు సర

03ATP13.qxd:03ATP13.qxd 14/08/22 11:22 PM Page 1

స్వాతంత్ర్యం.. గణతంత్ర్యం..లో జెండా ఎగురవేసే విధానాలు

- ప్రతి భారత పౌరుడు తెలుసుకోవాల్సిన విషయాలు

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర్య దినోత్సవం, ఈ రెండు రోజులు భారతీయులకు చాలా ముఖ్యమైనవి. పైగా ఈరెండు ప్రత్యేకమైన రోజుల్లోనూ జెండా ను ఎగురవేస్తారు. అయితే ఈ ఎగురవేసే విధానంలో తేడా ఉంటుంది. అదిమీకు తెలుసా.. ? అసలు జెండా ఎగురవేయడం అంటే ఏమిటో.. ఆవిష్కరణ అంటే ఏమిటో మీకు తెలుసా..? లేదంటే ఇది చదవండి. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటాము. అయితే ఈ రెండు ప్రత్యేకమైన రోజుల్లో జెండాను ఎగురవేస్తారు. అయితే స్వాతంత్ర్య దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి జెండా ఎగురవేయడంలో తేడా ఉంటుంది. ఇది మీకు తెలుసా..? ఆగస్టు 15వ తేదిన జెండాను మడతపెట్టి.. జెండా స్తంభం దిగువన కడతారు. జెండా ఎగురవేయడానికి ముందు దానిని స్తంభం కొన వరకు లాగి.. ఆ తర్వాత జెండాను ఎగురవేస్తారు. దీనిని జెండా ఎగురవేయ డం అంటారు. వలసవాద ఆధిపత్యం తర్వాత దేశం విముక్తి పొందిందని ఈ ప్రక్రియ సూచిస్తుంది. జనవరి 26న త్రివర్ణపతాకాన్ని.. జెండా స్తంభం కొన వద్ద ఎత్తుగా కడతారు. స్తంభం మధ్య లేదా దిగువ ఎత్తులో కట్టరు. అప్పుడు తాడు లాగుతారు. అప్పటివరకు ముడుచుకుని ఉన్న జెండా, తాడు లాగుడుతో ఓపెన్ అవుతుంది. దానిని జెండా ఆవిష్కరణ అంటారు. ఇది ఇప్పటికే స్వేచ్ఛాయుత దేశం అని ఈ ప్రక్రియ సూచిస్తుంది. అందుకే గణంత్ర దినోత్సవం రోజు.. జెండాను తక్కువ ఎత్తులో వేలాడదీయరు. పైగా స్వా తంత్ర్య దినోత్సవం సంద ర్భంగా న్యూఢిల్లీలోని ఎర్రకో టలో జెండా ఎగుర వేస్తారు. లాక్క్వి లా ప్రాకారంపై నుంచి దేశాన్ని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ రాజధానిలోని రాజ్‌పథ్‌లో వేడుకలు జరుగుతాయి. రాజ్‌పథ్‌లో రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదిన 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటు న్నాం. ఈ నేపథ్యంలో ప్రధానమ ంత్రి నరేంద్రమోదీ ప్రతి ఇంట్లో జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రజలను కోరారు. తమ సోషియల్ మీడియా ప్రొఫైల్ పిక్చర్లను త్రివర్ణ పతాకంగా మార్చుకుని దేశ భక్తి చాటుకోవాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

రెపరెపలాడుతున్న జాతీయ జెండా

అన్నా సేవా కార్యక్రమానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం సరికాదు - లక్ష్మికాంతమ్మ

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న సేవా కార్యక్రమానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం సరికాదని పిజెఆర్‌ట్రస్టు ఇన్‌చార్జ్ లక్ష్మికాంతమ్మ పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి సేవే లక్ష్యంగా పేద ప్రజల కోసం పది సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందులో భాగంగా గత సంవత్సరం నుంచి గుత్తి, పామిడి మండలాల్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చేరోగులకు, వారి సహాయకులకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్న సేవా కార్యక్రమాన్ని నిర్వ హించారు. అందులో భాగంగా గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో పది రోజుల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చగా అనుమతి కావాలంటూ ఆసుపత్రి సూపరింటెండెంట్ అధజకారి డిసిహెచ్ఎం అధికారి దృష్టికి తీసుకుపోయినప్పటికీ స్పందించకపోవడంతో కలెక్టర్‌తో విన్నవిం చినప్పటికీ స్పందించని అధికారులు, అయినప్పటికీ గుంతకల్లు పట్టణ ంలోని ప్రభుత్వ ఆసుపత్రి బయట అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వైఎస్ఆర్ సిపి కార్ యకర్తలు, నాయకులు అడ్డగించడంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించ లేకపోయారు. పేద ప్రజల కోసం ఉచితంగా అన్న దాన కార్యక్రమం నిర్వ హించ డానికి సంబంధిత అధికారు లు స్పందించి పెరుమాళ్ల జీవానందరెడ్డి నిర్వహిస్తున్న అన్న సేవాకార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరు తూ అడు గడుగునా అడ్డుపడుతు న్న వారిని ఆ పరమాత్ముని ఆశీ స్సులతో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నా మని పిజెఆర్ ట్రస్టు ఇన్‌చార్జ్ లక్ష్మి కాంతమ్మ తెలియ జేశారు.

మాట్లాడుతున్న పిజెఆర్‌ట్రస్టు ఇన్‌చార్జ్ లక్ష్మికాంతమ్మ

ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోండి

- ఎపి చేతివృత్తి దారుల సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షులు లింగమయ్య

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

భవన నిర్మాణ కార్మికులుగా బెంగుళూరులో పని చేస్తూ మొహరంపండుగకు స్వగ్రామం కర్ణాటక లోని గుల్బర్గాకు వచ్చిన చాకలి భీమప్ప, చాకలి మోహనప్పలు తిరిగి బెంగుళూరుకు వెళ్తు ండగా గార్లదిన్నె సమీపం లోని కనంపల్లి హైవేపై రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విష యం తెలిసిందే. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని ఆర్థిక సహాయం చేయా లని సిపిఐ అనుబంధం ఎపి చేతివృత్తిదారుల సమా ఖ్య జిల్లా గౌరవాధ్యక్షుడు లింగమయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. కనంపల్లి హైవే వద్ద మృతి చెందిన ఇద్దరు యువకులు అర్థాంతరంగా దూరం కావడంతో వారి కుటుంబాల్లో పెను విషాదం మిగిలందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన భీమప్ప, మోహనప్పలపై ఆధార పడి జీవిస్తున్న బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

లింగమయ్య

బిసి ఉద్యోగ సంఘం నాయకులు ఎంఎ లక్ష్మణరావు సస్పెన్షన్ ఎత్తివేయాలి - బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ యాదవ్

ఎస్కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగం చేస్తున్న సూపరిం టెండెంట్ ఎంఎ లక్ష్మణ రావుకు ఇచ్చిన సస్పెన్షన్ చేయడాన్ని బిసి విద్యార్థి సంఘా రాష్ట్ర కమిటీ తీవ్రంగాఖండి స్తోందని బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపా ల్ యాదవ్ పేర్కొన్నారు. యూనివర్సిటీ ఉద్యోగులను సస్పె న్షన్ చేయాలంటే కొన్ని రూల్స్ ఉంటాయని, కాని యూనివర్సిటీ అధికా రులు వాటినిపాటిం చకుండా సస్పెన్షన్ ఆర్డన్‌ను ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఉద్యోగస్తులపైన ఇలాంటి చర్యలు చేపట్టడంచాలా దారుణం అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిసి ఎస్సీ, ఎస్టీ సంఘాలను కలుపకుని పెద్ద ఎత్తున తీవ్రంగా ఉద్యమం చేపడుతామని తెలియజేశారు.

మాట్లాడుతున్న బిసి విద్యార్థి సంఘం నేతలు

కనీస వేతనాలు ప్రకటించాలి

- ఆగస్టు మూడో వారం నుంచి ఉద్యమ కార్యాచరణ

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎంఏ గఫూర్

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎంఏ గఫూర్

కార్యక్రమానికి హాజరైన నాయకులు, అసంఘటిత కార్మికులు

అనంతపురం అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు ప్రకటించక 15 సంవత్సరాలు కావస్తోందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎంఏ గఫూర్ తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో కనీస వేతనాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్రంలో ఆగస్టు మూడో వారం నుంచి సెప్టెంబర్ మూడవ వారం వరకు ఉద్యమ కార్యచరణను సిఐటియు రూపొందించినట్లు పేర్కొన్నారు. శనివారం ఉదయం అనంతపురం నగరంలోని గణనాయక భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసంఘటితరంగం కార్మికులకు కనీస వేతనాలు కల్పించాలని, వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడు మాసాల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినత్రిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. హిందూపురంలో ఉన్న గార్మెంట్ పరిశ్రమలు అదే మూడు కిలోమీటర్ల అవతల కర్ణాటకలో ఉన్న గార్మెంట్ పరిశ్రమల్లో పనిచేస్తే అదే కార్మికులకు 15వేల వేతనం అందుతోందని వివరించారు. కనీసం వేతనాలు సవరించి ప్రకటించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికఇక అదనంగా పడే భారమేది ఉండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్. వెంకటేష్, నాయకులు గోపాల్, బాబు, అచ్యుతు, రమేష్‌లు పాల్గొన్నారు.

కెజిబివి బదిలీల ట్రాన్స్ఫర్ ఆర్డర్లలో గందరగోళం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

కెజిబివి ట్రాన్స్ఫర్స్ విషయంలో అధికారులు గందరగోళం సృష్టించారు. వెబ్ ఆప్షన్ ఇవ్వని ప్లేసును ఇచ్చారు. సీనియర్‌లిస్టులో సెకండ్ ప్లేస్‌లో ఉన్న ఉర్దూ సిఆర్‌టిలో విడోకు అన్యాయం చేసి చివరిలో ప్లేసులో ఉన్న వాళ్లకు అనంతపురం ఇచ్చారు. గుంతకల్లు సిఆర్‌టి అనంతపూర్, ధర్మవరం, హిందపురం వెబ్ ఆప్షన్ ఇచ్చింది. కానీ ఆప్షన్ ఇవ్వని ప్లేసు కదిరి ఇచ్చారు. ఇలాంటివి ఇంకా చాలా ఉన్నాయి. కనీసం ఆప్షన్ ఇచ్చు కున్న తరువాతెడిట్ ఆప్షన్ ఇవ్వాలి, ఇవ్వకుండా ఉద్యోగులను కన్ఫ్యూ జ్‌లోకి నెట్టారు. వెంటనే ఉద్యోగుల అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యోగులతో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఆజాదికా అమృత్ మహోత్సవాలలో భాగంగా రక్తదాన శిభిరం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

75 సంవత్సరాల ఆజాదికా అమృత్ మహోత్సవాల సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి ప్రగతి పథం యూత్‌అసోషియేషన్, లవింగ్ హార్ట్స్ ఫౌండేషన్, నెహ్రూ యువకేంద్రం అనంతపురం, భారత ప్రబుత్వం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరంను జంతు శాస్త్రము విభా గం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ట్స్ కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి, ఆర్‌జెడి నాగలింగరెడ్డి పాల్గొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, రక్తదానం చేయ డం ద్వారా ముగ్గురి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని తెలియజే శా రు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా యువజన అధికారి బిసాతిభరత్, రాష్ట్ర పతి అవార్డు గ్రహీత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణుప్రియ, డాక్టర్ జయ లక్ష్మి, శ్రీనివా సులునాయక్, డాక్టర్ అరుణ, రాజశేఖర్, డాక్టర్ అరవింద్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్‌కుమార్, రెడ్ క్రాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం

గ్యాస్ సిలెండర్ల దొంగ అరెస్టు

అనంతపురం క్రైం, ఆగస్టు 13 ప్రభాతవార్త

గ్యాస్ సిలెండర్లు దొంగతనం గురించి ఉన్నతాధికారులకు రాబడిన సమాచారం మేరకు 4వ పట్టణ పోలీసులు ఉదయం నీరు ప్రగతి పార్కు ముందర ఫణికు మార్, రహమత్ నగర్, అనంతపురం టౌన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి 36 వివిధ రకాల కంపెనీలకి చెందిన సిండెర్లు సీజ్ చేశారు. మణికుమార్ మారుతినగర్ ఆదర్శకాలనీ 80 ఫీట్ రోడ్డు, వివిధ ప్రాంతాలలో ఇంటి ఆవరణలో ఉంచిన ఖాళీ గ్యాస్ సిలిండర్లని దొంగతనం చేసి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసే వాడు. అతన్ని అరెస్టు చేసి కోర్టుకు పంపడమైంది. ఈ విషయంలో సిఐ జాకీర్‌హుస్సేన్, ఎస్ఐలు జమాల్ బాషా, గంగాధర్ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుకున్న గ్యాస్ సిలెండర్లను, దొంగను చూపుతున్న పోలీసులు

బడుగుబలహీన వర్గాల ఆర్ఈఎఫ్ ఉద్యోగులపట్ల

జెఎన్‌టియు, ఎస్కేయూ విసిలు తప్పుడు వైఖరి మార్చుకోవాలి

- ఆర్ఇఎఫ్ డా.హెచ్.రామచంద్ర

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

అనంతపురంలో విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్ లర్స్ వీరి అవినీతిని ప్రశ్నిస్తున్న రిజర్వేషన్ ఎంప్లాయీస్‌ఫెడరేషన్ ఆర్ఇఎఫ్ నాయకులను టార్గెట్ చేసి రాయలసీమ అధ్యక్షుడు ఎండి నాగభూషణను స్టేట్ విశ్వవిద్యాల యాల అధ్యక్షులు లక్ష్మణ్ రావులను సస్పెండ్ చేసి కక్ష సాధింపు చర్యలను ఖండి స్తున్నామని ఆర్ఇఎఫ్ డా.హెచ్. రామచంద్ర, సాకే నరేష్ .పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిజర్వేషన్ వర్గాల ఎస్సీ, ఎస్టీ, బిసి ఉద్యోగులను టార్గెట్ చేసి అకారణంగా ఎస్కేయూలో సూపరింటెండెంట్ లక్ష్మణ రావు, జెఎన్టియులో సూపరింటెండెంట్ ఎండి నాగభూష ణలను సస్పెండ్ చేయడం, వేదించడం మానుకోవాలని వీరి సస్పెన్షన్‌ను ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే విశ్వవిద్యాలయాలను రిజర్వేషన్ వర్గాలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వలగొండ రామకృష్ణ, రాయలసీమ అధ్యక్షులు ఎస్.రాధవరావు, జిల్లా గౌరవాధ్యక్షులు కోటిమల్లేష్, ఎంఎ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఇఎఫ్ నాయకులు డా.హెచ్.రామచంద్ర

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా జాతీయ జెండాలతో ర్యాలీ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం మూర్తి నగర్‌లోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఎటిపి 9 బ్రాంచ్ విద్యార్థులు జెండాలను చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటి జాతీయ జెండా ఎగురవేయాలని, ఇంటింటా జాతీయ జెండాను అందించడం జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఒక్కరూ జాతీయ భావం పెంపొందేలా పలు కార్ యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు భరతమాత, మహాత్మాగాంధీ, భగత్‌సింగ్ వేషధార ణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎజిఎం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు ప్రిన్సిపాల్ శాంత, తిరుమలేష్‌రెడ్డి, గంగా ధర్, చంద్రకళ, జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మాధవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎం.ఎ.గాఫూర్

అనంతపురం అర్బన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్‌పై వైసీపీ పార్టీ చర్యలు తీసుకుని ఉండాల్సిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎంఏ గఫూర్‌పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక గణేనాయక్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజా సమస్యల కోసం పనిచేయాల్సింది పోయి ఈ రకమైన చర్యలకు పాల్పడటం విచారకం అని అన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవా ల్సిందిపోయి వెనకేసుకొచ్చే విధంగా వైసీపీ నాయకులు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఆ పార్టీ నాయకులకు సంబంధించి గతంలో ఇద్దరు నాయకులు మహిళలతో అశ్లీలంగా మాట్లాడుతూ.. బయటపడ్డారని అన్నారు. వాటిపై ఎటువంటిచర్యలు తీసుకోకుండా మిన్నకుండడం సరైంది కాద న్నా రు. ఆ వీడియోలు అసలు ఇవ్వు కాదు తేల్చాలంటే గోరంట్ల మాధ వ్ మొబైల్ ఫోన్ చూస్తే సరిపో తుందని చెప్పారు. అది చేయకుండా రాజకీయ ఒత్తిళ్లకు అనుగుణంగా వారి మాటలను ఎస్పీ చెప్పడం శోచనీయమన్నారు. ఇప్పటికైన వైసీపీ తప్పు చేసినట్టు ఆరోపణలు వస్తున్న మాధవ్‌పై చర్యలు తీసుకో వాలని అన్నారు. ఆ తర్వాత విచారణ చేపట్టి నిజానిజాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటే బాగుంటుందన్నారు. ఆయన మాట్లాడుతున్న తీరు ఆక్షేపనీయం అన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎం.ఎ.గాఫూర్

నేడు రాజకీయ పరిస్థితులపై ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థుల పాత్ర సమావేశం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్రాల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై 14న ఆదివారం ఉదయం 11 గంటలకు జరుగు రౌండ్‌టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ, కనీస స్వేచ్ఛ, హక్కులు పొందలేక ప్రజలు, ఉద్యోగ లు, కార్మికులు, విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని వీటి స మూల మార్పు కొరకు చర్చించడానికి అన్ని రాజకీయ, వామపక్ష పార్టీలు, అభ్యుదయ మేదావులు, స్వచ్ఛంద సంస్థలు, కుల, ప్రజా, కార్మిక, మహిళా, విద్యార్థి సంఘాల నాయకులు విరివిగా పాల్గొని సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

వివాహానికి ఆర్థిక సహాయం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామానికి చెందిన ఎం.బయ మ్మ కుమార్తె లక్ష్మి వివాహానికి శని వారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నిరుపేదకుటుంబాల వివాహాల కు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోష కరమని వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గొర్లు రామన్న, దేరంగుల శంకరయ్య, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బిసి సెల్ బండి పరుశురామ్, బెస్త నారాయణ స్వామి, దండు ప్రకాష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

అనంత లక్ష్మి ఇంజినీరింగ్‌కళాశాలలో ఆజాదికా అమృత్ మహోత్సవం

ఎస్కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త

అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్‌ను ఘనంగా నిర్వహించారు. భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవ త్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్స వ్‌లో భాగా జాతీయ జెండాల తో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చైర్మన్ అనంత రాముడు జెండా ఊపి ప్రారంభించారు. వీరితోపాటు ప్రిన్సిపాల్ డా.వి.మూర్తిరావు ఖోకలే పాల్గొన్నారు. ఈ సందర్భ ంగాచైర్మన్ మాట్లాడుతూ.. బ్రిటీష్ తెల్లదొరల కబంధ హస్తాల నుంచి భారతమాతకు విముక్తి లభజించి 75 ఏళ్లు కావస్తున్న సందర్భంగా త్రపి ఒక్కరు ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుక లను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.రామ సుబ్బారెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డా.సురేంద్రనాయుడు, విభాగ అధిఎతులు, కళాశాల ఆచార్యులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

అనుమతి లేని పాఠశాలలు.. అక్రమ అడ్మిషన్లు

- చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎ డిమాండ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో నారాయణ విద్యా సంస్థలు అనుమతి లేకపోయినా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి అక్రమంగా అడ్మిషన్లకు పాల్పడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎ ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌ఆలం పీడిఎస్‌యు కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు రాష్ట్ర పాఠశాల విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిటీ సీఈఓ ఆలూరు సాంబశివారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అక్రమ అడ్మిషన్లు, పాఠశాలల అనుమతుల గురించి డిఇఓకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారణ పేరుతో త్రిమెన్ కమిటీని వేయించి అది నిజమైతే తప్పకుండా వాటిమీద చర్యలు తీసుకుంటామని కాలయాపన చేశారన్నారు. అయితే ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తి రగిలించిన మెడికోలు

- స్వాతంత్ర్య సమరయోధుల పాత్రలతో నాటికలు ప్రదర్శించిన ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు - అభినందించిన ప్రిన్సిపాల్ మైరెడ్డి నీరజ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో మేడికోలకు, డాక్టర్లు, ఉపాధ్యాయేతర సిబ్బం ది, మినిస్టీరియల్ సిబ్బందికి విడి విడిగా స్వాతంత్ర్య సమరయో ధులనాటికల పోటీలను నిర్వహించి, నాటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను, ఇప్పటి తరానికి అర్థమయ్యే విధంగా వారిలో స్ఫూర్తి రగిలించ డానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ మైరెడ్డి నీరజ తెలిపారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల పాత్రలతో మేకప్ ధరించి సుమారు ఐదు నిమిషాలపాటు స్వాతంత్ర్య సంగ్రామంలో వారి పాత్ర తీరుతెన్నులను అత్యంత అద్భుతంగా ఏకచిత్ర ప్రదర్శన రూపంలో అభినయం చూపించారని, ఇది అత్యంత అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య డా.శ్రీదేవి, వైద్యులు డా. శైలజా, డాక్టర్ సుమన గోపిచంద్, డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు, వైద్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వివిధ వేషధారణల్లో వైద్య విద్యార్థులు

రూరల్ గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ

అనంతపురం రూరల్, ఆగస్టు13ప్రభాతవార్త:

ఆజాదిగా అమృత్ మహోత్సవ వేడుకలలో భాగంగా హార్ ఘర్ తిరంగా అనంత రూరల్ మండల రూరల్ పంచాయితీలో గ్రామ సర్పంచ్ ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలోశనివారంప్రభుత్వ పాఠశాలవిద్యార్థుల తోఉపాధ్యయులు, పంచాయితీ,సచివాలయ సిబ్బంది,వలంటర్లీ జాతీయ జెండాతో గ్రామ వీధులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆజాదిగా అమృత్ మహోత్సవలో భాగంగా హార్ ఘర్ తిరంగా సందర్భంగా ప్రతి గ్రామంలోని ఇంటి పై జాతీ య జెండా ఎగరవేయాలని ఆదేశాలు ఇవ్వడంతో వారి మేరకు రూ

06ATP13.qxd:06ATP13.qxd 14/08/22 11:24 PM Page 1

సమరవీరుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం : ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

- ఉద్యమకారుల స్ఫూర్తితో విద్యార్థులు దేశ సేవ చేయాలి - సబ్‌కలెక్టర్ నవీన్

- 1000 మంది విద్యార్థులచే భారీర్యాలీ

పెనుకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

రవి అస్తమించిన బ్రిటీష్ సామ్రాజ్యంపై ఉద్యమం చేపట్టి ఎందరో మహానీయులు సమరవీరుల త్యాగ ఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించిందని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. శనివారం ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్ నవీన్ ముఖ్య అతిథి లుగా పాల్గొన్నారు. ఆజాదిక అమృత్ మహోత్స వం కార్యక్రమంలో భాగంగా 1000 మంది విద్యార్థినీ, విద్యార్థులు భారీర్యాలీ నిర్వహించారు. 75 మంది విద్యార్థులు గాంధీ వేషధారణ, మరికొందరు విద్యార్థులు భరతమాత వేషధారణ ధరించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ జూని యర్ కళాశాల నుంచి ప్రారంభమై అంబేద్కర్‌సర్కిల్, దర్గా సర్కిల్, శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్, కోర్టురోడ్డు, గాంధీ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి తిరిగి జూనియర్ కాలేజ్ మైదానం కు చేరుకుంది. సభాస్థలి వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్‌లు ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమం దేశమ ంతటా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలన్నారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ.. 200 ఏళ్ల బ్రిటీష్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడ్డా రన్నారు. చదువుకోవడానికి బడులు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం సిద్ధిం చిందని, ఈ రోజు మనందరం అనేక వసతులతో కూడిన విద్యను అందుకుం టున్నామంటే అది వారి కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు స్వర్ణలత, ఎంపిడిఓ శివశంకరప్ప, నగర పంచాయితీ కమిషనర్ వంశీకృష్ణ, భార్గవ్, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫరూక్, ఎంపిపి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ సునీల్, నందిని జయశంకర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నాగ లూరు బాబు, పట్టణ కన్వీనర్ వాల్మీకి నరసిం హులు, ఓంశాంతి సంస్థ బ్రహ్మకుమారిలు, వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల అధికారులు, కౌన్సిలర్లు, కౌ-ఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరు లు పాల్గొన్నారు.

వేషధారణలో ఉన్న విద్యార్థులతో సబ్‌కలెక్టర్, ఎమ్మెల్యే

1000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అర్హులైన ప్రతి కుటుంబానికి తలుపు తట్టి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె, ఆగస్టు 13 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎంపి తలారి రంగయ్య, కన్వీనర్ నరేంద్రరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నారాయ ణరెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రరాష్ట్రానికి రానున్నవన్నీ మంచి రోజులే నని, జగనన్న మార్కు పరిపాలన ఒక నూతన అధ్యాయానికి నాంది అని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా గార్లదిన్నె మండలం కేశవాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ మన ముఖ్యమంత్రిగా జగనన్న ఎన్నిక అవుతారని ప్రముఖ మీడియా సంస్థ ఇండియా టుడే సర్వేలో తేలిందని అన్నారు. ఇది మనకెంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన ఇదే గ్రామానికి చెందిన జన్నే వెంకటరాముడు ఇంటికి వెళ్లారు. జగనన్న ఇంటి యజమానికి రాసిన లేఖను చూపించారు. అందులో వారు పొందిన లబ్ది 4,16,534 లక్షలు అన్నారు. ఈ సందర్భం గా జెన్నే వెంకట్రాముడు మాట్లాడుతూ.. నిజానికి జగనన్న లేకపోతే మా కుటుంబం వీధిన పడేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకా పా నాయకులు ఆలూరు ఎరిస్వామిరెడ్డి, కేశవవాపురం సర్పంచు రామాంజినేయులు, ఎంపిపి నీళ్లపాటి వెంకట్ నారాయణ, వైస్ ఎంపిపి రామ్మో హన్‌రెడ్డి, సొసైటీ సింగిల్ విండో ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, భగీరథ సేవ ఫౌండేషన్ చైర్మన్ కొండ యాధవ్ చీమల రామకృష్ణ, ఎగువపల్లి రవి, బోరు శివ, చీమల శ్రీనివాసులు, అట్టేసిన వినోద్ కుమార్ యాదవ్, చిరంజీవి, కొప్పల కొండ చౌడప్ప, నారాయణ, గార్లదిన్నె మండల వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఇతర అధికారులు

ప్రతి పేదకు సొంత గృహం జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత గృహం కలి ్పచేందుకు జగనన్న కాలనీ లను ప్రారంభించినట్లు ఎమ్మె ల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గృహాలు మంజూరైన వారికి మెటీరియ ల్ సరఫరా చేస్తున్నామని అదేవిధంగా ఆయా కాలనీల్లో కోట్లాది రూపాయల అంచనా వ్యయంతో మౌళిక సదుపా యాలు కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మున్సిపల్ పరిధిలోని 22వవా ర్డులో చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఆ ప్రాంత కౌన్సిలర్ సులోచనతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగాచ చెట్నేపల్లి లేఅవుట్‌లో నూతనంగా ప్రభు త్వం కేటాయించిన పక్కా గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత వుండి ఇంటి నివేషన స్థలం రాని వారు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి ఇంటి పట్టాతో పాటు పక్కా గృహం మంజూరు చేస్తామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్ పీరా, ఎంపిపి విశాలాక్షి, జెడ్‌పిటిసి రాధిక, జిల్లా నాయ కులు మధుసూ దన్‌రెడ్డి, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, సివి రంగారెడ్డి, బేడల వెంటరాముడు, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రక్షాబ ంధన్ పురస్క రించుకుని బ్రహ్మకుమారీలు ఎమ్మెల్యే వైవిఆర్‌కు రాఖీ కట్టారు.

జగనన్న గృహాన్ని ఎమ్మెలే వైవిఆర్ ప్రారంభిస్తున్న దృశ్యం

మంచి సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నాం

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి

అగళి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడేళ్లుగా వారు ప్రజల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ప్రజల నుంచి రేషన్‌కార్డు స్కిప్పింగ్, కొత్త రేషన్‌కార్డులు, డ్రైనేజీ లు, కమ్యునిటీ భవనాల గురించి వినతులు అందాయి. అగళి బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయించాలని సర్పంచు లక్ష్మమ్మ హనుమంతరాయప్పను ఆదేశించారు. ప్రతి పంచా యితీకి ప్రభుత్వం ఈ పథకం కింద 20 లక్షల రూపాయలను విడుదల చేస్తుందని అందులో మరుగుదొడ్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వీరి వెంట తహశీల్దారు జీలాని, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎస్ఐ లావాణ్య, ఎంపిపి రేణుకా కామరాజు, ఎంపిటిసి సురే ష్, సీనియర్ వైఎస్ఆర్‌సిపి నాయకులు వక్కలిగ సంఘం నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ తిప్పేస్వామి, కన్వీనర్ మహేంద్ర, మాజీ కన్వీనర్ శ్రీనివాస్, చంద్రప్ప, సర్పంచు నటరాజు, శివకుమార్, మండల ఉపాధ్యక్షులు గా యత్రి హేమంత్, మాజీ జడ్పిటిసి శివన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నా రు.

గడపగడపకు హాజరైన ఎమ్మెల్యే తిప్పేస్వామి

బీసీ వేల్ఫేర్ డీడీపై దురుసు ప్రవర్తించిన ఓ ఏబీసీడబ్ల్యూవో

ఆ ఏబీసీడబ్ల్యూవో బదిలీకి డీడీనే కారణమని అనుమానం వ్యక్తం చేస్తున్న వైనం

కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో ఇన్‌చార్జ్ ఓ వార్డెన్‌కు ఇవ్వాలని పలువురు వార్డెన్ల ఒత్తిడి

తన బాధను ఎవ్వరికి చెప్పుకోలేక తెలియక మానసికంగా కృంగిపోతున్న డీడీ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

బీసీ వేల్ఫేర్ మహిళా డీడీపై ఓ ఏబీసీడబ్ల్యూవో ఫోన్ చేసి దురుసుగా ప్రవర్తించిన ఘటన జిల్లాలో తీవ్ర కలకం రేపుతోంది. అంతే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఓ వార్డెన్‌కు ఏబీసీడబ్ల్యూవో ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించాలని పలువురు బీసీ హాస్టల్స్ వార్డెన్లు కూడా డీడీపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఆ డీడీ తన బాధను ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక మానసికంగా లోలోపలే కృంగిపోతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఖుష్బూ కొఠారి ఏప్రిల్ నెలలో జాయిన్ అయ్యింది. అంతక ముందు ఇన్‌చార్జ్ డీడీ (ఎఫ్ఏసీ)గా ఉన్న ఓ ఏబీసీడబ్ల్యూవోను కొన్ని రోజుల తర్వాత డిసిప్లనరీ గ్రౌండ్ కింద కర్నూల్ జిల్లా డోన్‌కు బదిలీ చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ ఏబీసీడబ్ల్యూవోను వెంటనే రిలీవ్ చేస్తూ ఆయన బాధ్యతలను కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవో నరసింహారావుకు అప్పగిస్తూ ఆ శాఖ శాఖ డీడీ ఈ ఏడాది మే 16న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆయన తన బదిలీ వెనుక డీడీ హస్తం ఉందనే ఒక అనుమానంతోనే గత కొన్ని రోజులుగా ఆమె పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసింది.

అంతే కాకుండా ఆ ఏబీసీడబ్ల్యూ వో ఓ ఫైల్ విషయంలో శుక్రవారం డీడీకి ఫోన్ చేసి దురుసుగా ప్రవర్తిం చడం జరిగింది. దీంతో ఆమె అప్పటి నుంచి తన బాధను ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక తనలో తానే మానసికంగా కృంగిపోతుంది. ఈ విషయం భయటకు రావడంతో ఆ ఏబీసీడబ్ల్యూవో ఆ మహిళా అధికారి (డీడీ) పట్ల దురుసుగా ప్రవర్తించడం మంచిది కాదని పలువురు ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కళ్యాణదుర్గం ఏబీసీడ బ్ల్యూవో ఇన్‌చార్జ్ బాధ్యతలను ఏఎస్‌డబ్ల్యూవోకు తొలగించి మాతృ శాఖకు చెందిన ఓ వార్డెన్ (ప్రస్తుతం డిప్యూటేషన్ మీద ఓ కార్పొరేషన్ ఈడీగా పనిచేస్తున్నారు)కు ఇవ్వాలని గత కొన్ని రోజుల క్రితం పలువురు వార్డెన్లు డీడీని కలిసి వారి సంఘం తరుపున లెటర్ ఇవ్వడం జరిగింది. మరి కొన్ని రోజులు తర్వాత రెండో సారి లెటర్ ఇవ్వడం జరిగింది. వార్డెన్లకు ఏబీసీడబ్ల్యూవో ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇవ్వకూడదని తనకు డైరెక్టర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పడం జరిగింది. అయినా కూడా వార్డెన్లు అక్కడితో ఆగకుండా.. ..గతంలో గ్రేడ్-1 వార్డెన్లకు ఏబీసీడబ్ల్యూవో ఇన్‌చార్జ్ బాధ్యతలను డీడీలే అప్పగించేవారని, ప్రస్తుతం ఒక జిల్లాలో ఓ జిల్లా అధికారికి ఏబీసీడబ్ల్యూవో ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారని, ఆ విధంగానే ఇక్కడ కూడా ఇవ్వాలని గత కొన్ని రోజులుగా డీడీపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. దీంతో ఆ డీడీ ఒత్తిడి తట్టుకోలేక ఆ వార్డెన్‌కు కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడానికి జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపించడం జరిగింది. ఇలా తనకు జరుగుతున్న విషయాలను ఎవ్వరికి చెప్పాలో తెలియక డీడీ తనలో తానే మానసికంగా కృంగిపోతుంది. అయితే ఆ ఏబీసీడబ్ల్యూవో పైన, నిబంధనలకు విరుద్ధంగా ఏబీసీడబ్ల్యూవో ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్న పలువురు వార్డెన్ల తీరుపై ఆ డీడీ ఏ విధంగా ముందుకు వెళ్తుందోనన్నది బీసీ సంక్షేమ శాఖలో తీవ్ర ఉత్కంఠంగా మారింది.

స్వాతంత్ర పోరాట ఘట్టాల ఛాయచిత్ర ప్రదర్శనను ప్రారంబించిన కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త

భారత దేశానికి స్వాతంత్రం సమూపార్జిం చడంలో ఆలనాడు మహనీయు లు చేసిన త్యాగాలను ఛాయ చిత్ర ప్రదర్శన రూపంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి గణేష్ సర్కిల్‌లోని భారత్ పెట్రోలియం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ శనివారం సాయంత్రం ప్రారం భించారు.1964-47 సంవ త్సర కాలంలో జరిగిన స్వాతంత్ర ఉద్యమ పోరా ట ఘట్టాలు ఆనాడు బ్రిటీష్ పాలకులు, భారతీయులపై చూపిన వివక్షత, స్వాతంత్ర సమర యోధుల త్యాగాలు తదితర అంశాలను ప్రతిభిం భిస్తూ ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలను కలెక్టర్ వీక్షించారు. అనంతరం కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, జాతీయ ఉద్యమానికి కృషి చేసిన మహనీ యుల త్యాగాల చరిత్రను భారత్ పెట్రోలియం సంస్థ ప్రజలకు స్ఫూర్తి కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల నిర్వాహ కులను అభినందించారు. అలాగే ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల లో ఈ స్టాల్స్‌ను పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. భారతదేశ స్వాతంత్రం కోసం అనేకమంది సమైక్యంగా బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశ విముక్తికోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్నారని, అలాంటి మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి అనిత, ఆర్‌డిఓ భాగ్య రేఖ, తహశీల్దార్ భాస్కర్ నారాయణ, భారత్ పెట్రోలియం యాజమన్యాం, ప్రతినిధులు రెహమాన్, దశరథ్, సుధీర్ తదిరతులు పాల్గొన్నారు.

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

జాతీయ జెండాలను పంపిణీ చేసిన సెంట్రల్ యూనివర్సిటీ విసి

అనంతపురం సిటీ, ఆగస్టు 13 ప్రభాతవార్త

కేంద్ర విశ్వవిద్యాలయం విసి ఎస్ఎ కోరి ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిధిలోని గ్రామాల్లో జాతీ య జెండాలను పంపిణీ చేశారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్‌ఘర్‌కా తిరంగా ను పురస్కరించుకుని సెంట్రల్ యూనివర్సిటీ విసి కోరి ఆధ్వర్యంలో 600 జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం శాశ్విత క్యాంపస్‌కు దగ్గరగా ఉన్న జంతులూరు, రెడ్డివారిపల్లి గ్రామాలను గతంలో యూనివర్సిటీ దత్తత తీసుకున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం విసి కోరి జంతులూరు, రెడ్డివారిపల్లి గ్రామాల్లో ఇంటింటికీ జెండాలను పంపిణీ చేసి ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. ఈ సందర్భంగా జంతు లూరు మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ విసి ఎస్ఎ కోరి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నంబులపూలకుంట, ఆగస్టు 13, ప్రభాతవార్త:

గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధి లోని పి.కొత్తపల్లి, సచివాలయం పరిధిలోని దిగువతూపల్లి, ఎగువ తూపల్లి, విన్సెంట్ ఫెర్రర్ కాలనీ, మల్లెంవారిపల్లి, గ్రామాలలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సిద్దారెడ్డికి పూలమాలలు, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి గడప గడపకు తిరుగుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుక ున్నారు. ప్రజల సమస్యలు తెలు సుకొని అక్కడికక్కడే పరిష్కారాన్ని చూపుతూ ముందుకు సాగారు. ఈ క్రమంలో దిగువతూపల్లి నందు ఎలక్ట్రికల్ కేబుల్ కావాలని ఎమ్మె ల్యేను కోరగా ఎలక్ట్రికల్ డిఈతో మాట్లాడి అవసరమైన ఎల క్ట్రికల్ కేబుల్ ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. పొజిషన్ సర్టిఫికెట్స్ కావా లని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా విఆర్ ఓతో మాట్లాడి సర్టిఫి కెట్స్ అవ సరమైన వారినిగుర్తించి పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నేడు పి.కొత్తపల్లి సచివాలయం పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో లబ్దిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరుగుతున్నదన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా పార్టీలకు ఎటువంటి తావులేకుండా కేవలం అర్హత ప్రామాణికంగా తీసుకొని గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ వ్యవస్థల ద్వారా లబ్దిదారులకు సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే చేరవేస్తున్నారన్నారు.

సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

అప్పరా చెరువు అప్పన్న సేవలు చిరస్మరణీయం

తన సహచరుడు నీలం సంజీవరెడ్డి తదితరులతో అప్పరచెరువు చెన్నప్ప

బళ్లారి అలిపోర్ జైలులో జైలు శిక్ష అనుభవించిన చెన్నప్ప(అందుకు సంబంధించిన పత్రం)

అప్పరచెరువు చెన్నప్పని సత్కరిస్తున్న నాటి మంత్రి రుక్మిణమ్మ

1976 హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హరిజన మహాసభకి అధ్యక్షత వహించిన అప్పరచెరువు చెన్నప్ప నాటి మమొంటో

(మొదటి పేజీ తరువాయి) పలికి పూమాలలతో సత్కరించి జైలుకి పంపారు. జైలు శిక్ష అనుభవిస్తున్న సమయంలో ఆయన కుమారులలో ఒకరైన హరిదాసు మరణ వార్త విన్నప్పటికీ జైలు అధికారులకి క్షమాభిక్ష దరఖాస్తు చేసుకుంటే వెళ్లడానికి అవకాశం ఉందని తెలపడంతో క్షమాబిక్ష దరఖాస్తుకు అంగీకరించకుండా జైలులోనే గడిపారు. 5 నెలలు జైలు శిక్ష అనుభవించిన తరువాత 12/05/1941న నాటి ప్రభుత్వం శిక్షను ఉపశమించి ఆయనని జైలు నుంచి విడుదల చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో విరోచితంగా పోరాడుతూనే నాటి సమాజంలో ఉన్నటువంటి రుగ్మతలపై పోరాటం చేశారు. ముఖ్యంగా అంటరానితనం, దళితులకు బావిలో నీళ్లు తీసుకోవడానిఇక అంగీకరించక పోవడం వంటి సామాజిక దురాచారాలపైన, దళిత స్త్రీల హక్కు ల కోసం పోరాటం చేయడం జరిగింది. కుల నిర్మూలన కార్యక్రమాలలోనూ, ఆలయ ప్రవేశ ఉద్యమాలలోనూ దళితులకు తాగునీటి వసతిని కల్పిం చడంలోనూ తీవ్రంగా శ్రమించారు.

ఈ సందర్భంలో ఒక అంశం, నాడు ధర్మవరం తాలూ కా కుంటిమద్ది గ్రామంలో దేశభక్త కొండ వేంకటప్పయ్య ఆధ్వర్యంలో జరిగిన సహపంక్తి భోజన కార్యక్రమంలో జరిగిన ఒక సంఘటన కారణంగా దాని కి చెన్నప్ప హాజరు కాకపోవడంతో గాడిచర్ల హరిసర్వోత్తవ ఎరావు చెన్నప్ప లేని కార్యక్రమం నాకు అవసరం లేదు అని అనగా వందలాది మంది వెళ్లి చెన్నప్పను కార్యక్రమానికి తీసుకురాగా కార్యక్రమం కొనసాగింది.

స్వాతంత్ర్యం అనంతరం దళిత హక్కుల కోసం.. : ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా దళితులకి హరిజన హాస్టళ్లను ఏర్పాటు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. స్వాతంత్ర్యము సిద్ధించిన అనంతరం ఆంధ్ర రాష్ట్ర లీతర్ బోర్డు మెంబర్‌గా పనిచేశారు. 1969లో జిల్లాలో జరిగిన అఖిల భారత దళిత మహా సభను చెన్నప్ప ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 1970లో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు హాజరు కావడం జరిగింది. చెన ్నప్ప సేవలకిగాను ప్రభుత్వం భూమిని సైతం వినోభబావే భూదాన ఉద్యమానికి అందించిన నిస్వార్థపరుడు చెన్నప్ప.

దేశప్రధాని ఇందిరాగాంధీ చేతులు మీదుగా తామ్రపత్రం : చెన్నప్ప సేవలకి మెచ్చి 1972వ సంవత్సరంలో దేశ ప్రధాని ఇందిరా గాంధీ చెన్నప్పకి తామ్రపత్రంతో సత్కరించడం జరిగింది. 1973వ సంవత్సరంలో ముఖ్యమంత్రి జలగం వెంగలరావు నుంచి అవార్డును అందుకోవడం జరిగింది. జిల్లాలో నీలం సంజీవరెడ్డి సహచరుడిగా, అనేక కార్యక్రమాలలో పాల్గొన్న గొప్ప వ్యక్తి చెన్నప్ప. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపడుతున్న మహత్తర కార్యక్రమంలో చెన్నప్పని సంస్మరించుకుని ఆధీశాలిని మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఆ మహానీయుడుని గుర్తించవలసిందిగా, దళిత వర్గానికి చెంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, జైలు జీవితం గడిపి, తామ్రపత్రంతో సత్కరించబడిన స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త అయిన అప్పచెరువు చెన్నప్ప (తుంపెర చెన్నప్ప)ని స్మరించుకుని తగిన గౌరవం దక్కేలా చూడాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉంది. అప్పరచెరువు చెన్నప్ప 1985 ఆగస్టు 5న అనంతపురంలోనే పరమపదించారు.

ఆగస్టు 14న వలకరించనున్న కమిషనర్ : ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆగస్టు 14న అనంతపురం నగర పాలక సంస్థ కమిషన ర్ భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు అనంతపురంలోని బుడ్డప్ప నగర్ నివారం ఉంటున్న తుంపెర నాగేంద్రప్ప (అప్పర చెరువు చెన్నప్ప కుమారుడు) ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించనున్నారు. ఈ సందర్భంగా అప్పర చెరువు చెన్నప్ప సేవలను స్మరించుకోనున్నారు.

ఎంపి మాధవ్ వివాదంలో కుటుంబాన్ని లాగడం సిగ్గు చేటు

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఆగస్టు 13 ప్రభాతవార్త

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ వివాదంలో ఏ మాత్రం సంబంధం లేని వారి కుటుంబాన్ని లాగడం సిగ్గు చేటని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ విమర్శించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో శనివారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న, బిసి సెల్ నగరాధ్య క్షులు, కార్పోరేటర్ శ్రీనివాసులు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శోభారాణితో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. గోరంట్ల మాధవ్‌పై ఫేక్ వీడియోలు క్రియేట్ చేసి టీడీపీనేతలు వికృత చర్యలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. ఒక పక్క గోరంట్ల మాధవ్‌తోపాటు జిల్లా పోలీసు యంత్రాంగం సైతం గోరంట్లపై జరుగుతున్నది ఫేక్ వీడియో ప్రచారమని స్పష్టం చేసినప్పటికీ పదేపదే టీడీపీ నేతలు అదే అంశాన్ని ప్రస్తావిస్తు